క్లుప్తంగా

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్ / వనస్థలిపురం రైతుబజార్‌లలో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 20, వంకాయ 23, బెండ 55, పచ్చి మిర్చి 36, కాకర 35, బీర 45, క్యాబేజీ 9, ఫ్రెంచిబీన్స్ 45, క్యారెట్ 15, దొండ 23–35, చిక్కుడు 40, గోకర 45, బీట్‌రూట్ 15, క్యాప్సికం 47, ఆలు 19, దోస 28, సొర 13, పొట్ల 18, ఉల్లి 18, చామగడ్డ రూ. 70 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న పాలక మండలి సభ్యులు

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి ఆలయ, ఉప ఆలయాలలోని హుండీలను గురువారం లెక్కించారు. రూ. 41,02,041తోపాటు 158 అమెరికన్ డాలర్లను భక్తులు స్వామివారికి సమర్పించారు. ఆలయ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్, పాలక మండలి సభ్యులు యాదిరెడ్డి, శ్రీనివాస్, అనిత, రాజుగౌడ్, అఖిలసాగర్, మల్లేష్‌గౌడ్, ఆలయ అర్చకులు ప్రవీణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి హజ్రత్ గాలీబ్ సాహెద్ ఉర్సు

మన్సూరాబాద్: చారిత్రాత్మక రాచకొండ అలవీ ప్రాంతంలోని గుట్టల మధ్య ఉన్న హాజత్ గాలిబ్ షహీద్ ఉర్సు ఉత్సవాలను శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ గులాం నబీ తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హకీమాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సంస్తాన్ నారాయణపురం మండల కేంద్రం నుంచి గంధం ఊరేగింపు ప్రారంభమై దర్గా వరకు చేరుకోవడంతో ఉత్సవాలు ప్రారంభవుతాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా, రంగారెడ్డి, మహబుబ్‌నగర్, హైదరాబాద్ నగరం నుంచి ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయని తెలిపారు.

ఇన్‌స్పెక్టర్‌కు సత్కారం



చైతన్యపురి: సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జానకిరెడ్డిని గురువారం గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి కలిశారు. శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. స్థానిక నాయకులు చిలుకూరు రాంరెడ్డి, ఆనంద్, వెంకటేష్‌చారి, ఓంకార్, రాజు, దాసరి జయప్రకాష్, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సందీప్, సాయితేజశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి అయ్యప్ప ఆలయ పుష్కర బ్రహ్మోత్సవం

హస్తినాపురం: కర్మన్‌ఘాట్‌లోని హరిహర క్షేత్ర అయ్యప్ప ఆలయం పుష్కర బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక పోస్టర్‌ను ఆలయ వ్యవస్థాపక చైర్మన్, చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వంగా చంద్రారెడ్డితో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికను దేవాలయ ధర్మకర్తలకు అందజేశారు. మార్చి 2న బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. 6న మహామృత్యు జయపాశుపత హోమం జరుగుతుందన్నారు. 5న చాగంటి కోటేశ్వరరావు అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. ఆలయ డైరెక్టర్లు విజేశ్వర్‌రెడ్డి, మిరియాల అంజయ్యగుప్తా, సద్ది సందీప్‌రెడ్డి, కేశవరెడ్డి, సూర్యప్రకాశ్‌గుప్తా, భిక్షపతిగౌడ్, లంకల రమేశ్ రెడ్డి, మల్లికార్జున్, మణిపాల్‌రెడ్డి, జగిని రమేశ్, హనుమాన్‌సాగర్, శివరాంరెడ్డి, జగిని శ్రీనివాస్, హరీష్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అజయ్ కుమార్

లక్డీకాపూల్: ప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా దాసరి అజయ్ కుమార్ ఘోష్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను గురువారం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరి యాదవ్ జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం యశోద నగర్ కాలనీకి చెందిన అజయ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణలో పార్టీని బలోపేతం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ స్థాయి కమిటీ వేయనున్నట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను చేపట్టనున్నట్లు జాతీయ అధ్యక్షుడు గిరి యాదవ్ వెల్లడించారు.

ముంపు సమస్యల పరిష్కారమే లక్ష్యం

బస్తీలు, కాలనీల్లోని లోతట్టు ప్రాంతంలో నెలకొంటున్న వరద ముంపు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్పొరేటర్‌గా విజయం సాధించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డితో 'సాక్షి' ఇంటర్వ్యూ...

–చైతన్యపురి

గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి



బాక్స్ డ్రైన్ పనులు పరిశీలిస్తునన కార్పొరేటర్ బద్దం (ఫైల్)



బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్, గడ్డి అన్నారం డివిజన్

ప్రశ్న: గడచిన రెండేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేపట్టారు?

జవాబు: ప్రధానంగా బస్తీలు, కాలనీలను ముంపు బారిన పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ముంపు కాలనీవాసులతో ఫ్లడ్ జేఏసీ ఏర్పాటు చేశాం. న్యూ గడ్డి అన్నారం కాలనీలో స్టాం వాటర్ లైన్ ఆధునికీకరణ, సరూర్‌నగర్ చెరువు నుంచి చైతన్యపురి మూసీ బ్రిడ్జి వరకు రూ. 18 కోట్ల జీహెచ్‌ఎంసీ నిధులతో బాక్స్ డ్రైన్ పనులు రూ. 25 లక్షలతో నాలా పూడికతీత పనులు చేయించాం. వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల సమస్యలను పరిష్కరించాం.

ప్రశ్న: భవిష్యత్‌లో ఎలాంటి పనులు చేపడుతున్నారు?

జవాబు: కృష్ణానగర్ శ్మశానవాటిక బ్యూటిఫికేషన్ చేపడతాం. అలాగే ఎస్‌సీటీపీ (గారెజ్ సెకండరీ కలెక్షన్ ట్రాన్స్‌పోర్ట్ పాయింట్) ఏర్పాటుకు అధికారుల నుంచి అనుమతి తీసుకున్నాం. రూ. 1.22 కోట్ల వ్యయంతో ప్రగతినగర్ పోచమ్మ టెంపుల్, రామాలయం లేన్, పీఅండ్‌టీ కాలనీ, వీవీ నగర్, మైత్రినగర్, శ్రీనగర్‌కాలనీలలో రహదారుల ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయి. చెరువు లోతట్టు కాలనీలలో దుర్వాసన రాకుండా ఉండేందుకు సివరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్ ఏర్పాటుకు యత్నిస్తున్నారు. వరదల వల్ల చెల్లాచెదురైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించాలంటే సుమారు రూ.3 కోట్లు అవసరం ఉంది. డివిజన్‌లో ఉన్న ఏకైక పార్కుగా అభివృద్ధికి కృషి చేస్తా.

ప్రశ్న: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమి?

జవాబు: అన్ని కాలనీలలో పర్యటిస్తూ స్థానికులకు అందుబాటులో ఉంటున్నాను. టోల్ ఫ్రీ నంబర్ 880182666 ఏర్పాటు చేసి ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొచ్చేలా చేశాం. స్థానిక సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల సిబ్బంది సెల్ నంబర్లతో కూడిన స్టిక్కర్‌లను ప్రతి ఇంటికీ అందజేశాం. దశలవారీగా ముంపు సమస్య పరిష్కరించేలా కృషి చేస్తున్నాను. చెత్త డంప్ లేని డివిజన్‌గా తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

ప్రశ్న: అధికారుల సహకారం ఎలా ఉంది?

జవాబు: రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే, అధికారులు సహా అందరి సహకారంతో డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంతో ఉన్నాను. అయితే సమస్యల పరిష్కారం, అభివృద్ధి నిధుల మంజూరు వంటి విషయంలో కారణాలు ఏవైనా అధికారుల సహకారం అనుకున్న స్థాయిలో లేదు.

బీఆర్‌ఎస్ పాలనలోనే గిరిజనుల సంక్షేమం



సేవాలాల్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సు. ధీర్‌రెడ్డి అన్నారు. గురువారం వనస్థలిపురం డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం వద్ద జై భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనుల సంక్షేమానికి సీఎం నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. వనస్థలిపురం డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్ గుడి అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, జై భవానీనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివ నాయక్, నేతలు బల్యా నాయక్, తుకారం నాయక్, శంకర్ నాయక్, హన్మంత్ నాయక్, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవి కుమార్, లతా ఆనంద్‌రాజ్, నవీద్, రాజు నాయీ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా వీరన్నగుట్ట...

మన్సూరాబాద్: వీరన్నగుట్ట క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని వీరన్నగుట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వీరన్నగుట్టపై ఉన్న శైవక్షేత్రాన్ని, దేవాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. గుట్ట చుట్టూ హెచ్‌ఎండీఏ, ఎండోమెంట్ శాఖలచే ప్రహరీని నిర్మించనున్నట్లు తెలిపారు. సమీప కాలనీలవాసులూ భాగస్వాములు కావాలని కోరారు. మహాశివరాత్రి పండగను వైభవంగా నిర్వహించేలా చర్యలు చేపట్టామని, శివరాత్రి రోజున లక్ష మంది భక్తులు మహాశివుడిని దర్శించుకునేలా పర్యటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టంచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, ఆనంద్‌యాదవ్, పారంద నర్సింగ్, కేకేఎల్ గౌడ్, అశోక్ నరహరిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం తథ్యం: కాంగ్రెస్



దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలన ఆద్యంతం అవినీతి, అక్రమాల ఊబిలా తాయారైందని ఆ పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడతం తథ్యమని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా రెండో రోజు పాదయాత్ర రామకృష్ణాపురం డివిజన్ వాసవి కాలనీ రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిర్వహించారు. గడప గడపకూ పాదయాత్రలో తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ కేసీఆర్ రాక్షస పాలనకు బొంద పెడతామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలకు ప్రజలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, బడంగ్‌పేట మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు బాబు, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్, సరూర్ నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు, పీసీసీ సెక్రటరీ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు చల్ల బాల్ రెడ్డి, సిద్దలా శ్రిష శేఖర్ రెడ్డి, రాల్లగుడెం శ్రీనివాస్, బాలు నాయక్, జైహింద్, మనోహర్, మౌనిక సుదర్శన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, తలటి రమేష్ శివ, బొక్క భూపాల్ రెడ్డి, గట్ల రవీంద్ర మన్న రవికుమార్, పరమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ శాలివాహననగర్ అంబేడ్కర్‌నగర్–2లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక నాయకుడు పెంటల రాంచందర్ గుడిసెవాసులతో కలిసి ఎమ్మెల్యే బలాలకు వినతి పత్రం సమర్పించారు. గురువారం శాలివాహననగర్‌లో ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలు బతుకుదెరువు నిమిత్తం నగరానికి వచ్చి కూలీనాలీ పనులు చేసుకుంటున్న గుడిసెల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు. కరెంట్ సౌకర్యం లేని కారణంగా నానా ఇబ్బందులు పడుతున్నామని, అంబేద్కర్‌నగర్–2లో కరెంట్ స్తంభాలు వేయించాలని బలాలకు విన్నవించామన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా జానకిరెడ్డి



చైతన్యపురి: సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.జానకిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన సీతారాం జవహర్‌నగర్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జానకిరెడ్డిని సరూర్‌నగర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినవిషయం తెలిసిందే. గతంలో చైతన్యపురి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసినందున ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందన్నారు. శాంతిభద్రతల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని జానకిరెడ్డి తెలిపారు.

బీజేపీతోనే సర్వతోముఖాభివృద్ధి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకలు

హయత్‌నగర్: రంగనాయకుల గట్టు కాలనీని అభివృద్ధి చేసింది బీజేపీయే అని, నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నానని చెప్పి బీఆర్‌ఎస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామరంగారెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా గురువారం కాలనీలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు వచ్చాయన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్‌లు చూపించి అదే అభివృద్ధి అంటూ స్థానిక ఎమ్మెల్యే ప్రచారం చేసుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నాయకులు బండారి భాస్కర్, మొగలయ్య, గోవిందాచారి, సంజన్న పాల్గొన్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి: ధీరజ్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లపై చెత్త ఇతర వ్యర్థాలను ఎప్పటిప్పుడు తొలగించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ధీరజ్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. గురువారం ఆర్‌కేపురం డివిజన్ హరి పూరి కాలనీ, జనప్రియ కాలనీ, ఎన్టీఆర్ నగర్, న్యూ హరిపురి కాలనీవాళ్లోని ఇళ్ల చుట్టు చెత్తాచెదారం పేరుకుపోయింది. చెత్తనుంచి దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు విషయాన్ని ధీరజ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన హరిపురికాలనీ, జనప్రియ కాలనీలలో పర్యటించారు. కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు రాములు యాదవ్, నాయకులు వెంకటేష్ యాదవ్, శ్రీను, సతీష్, శ్రీశైలం యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌టీపీలో కాంగ్రెస్ నాయకురాలి చేరిక

వైఎస్ షర్మిలతోనే సంక్షేమం : మామిడి రాంచందర్



వైఎస్సార్‌టీపీలో చేరిన హర్షలత

నాగోలు: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలోనే దివంగత ముఖ్యమంత్రి మహానేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయని వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మామిడి రామచందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ తమలపాకుల హర్షలత గురువారం రామచందర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ... ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌టీపీ జెండా ఎగరేసేలా ఇప్పటి నుంచి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల సమస్యలు పర్కిరించడంలో పూర్తి విఫలమైందని ఆరోపించారు. వైఎస్సార్‌టీపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కోట్ల వాసుదేవ్, నేతలు హాజ్రా, మనోజ్, శైలజ, శిరీష, ఉషారాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



మన్సూరాబాద్: సహారాస్టేట్స్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని కాలనీ మెయింటెనెన్స్ కమిటీ ఉపాధ్యక్షుడు రేణుకుంట్ల రాఘవేందర్, కోశాధికారి జగత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజ... ఈ పరీక్షా కేంద్రం 10 రోజుల పాటు ఉంటుందని, కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి గంగదాసు కృష్ణారెడ్డి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని వికలాంగుల సహకార సంస్థ కార్యాలయంలోని స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని రేకులతో చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేశారు. దీనిపై కార్పొరేషన్ అధికారులు చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పర్వేజ్ ఆధ్వర్యంలో రేకుల షెడ్డును గురువారం తొలిగించారు. సర్వే అనంతరం ఆ స్థలం ఎవరిది అయితే వారు మాత్రమే వెళ్లాలని ఇరువురికి సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆస్పత్రి ఎదుట ఆందోళన

మన్సూరాబాద్: చిన్న శస్త్ర చికిత్స కోసం పెద్దాసుపత్రికి వస్తే వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ ఎల్‌బీనగర్‌లోని ఓ హాస్పిటల్ ఎదుట మృతుడి కుటుంబ సభ్యులు గురువారం ఆందోళన చేశారు. బాధితుల సమాచారం మేరకు... నాగోలు బండ్లగూడ రాజీవ్ స్వగృహ సముదాయాల్లో నివాసముండే వై.రవీంద్ర కుమార్(44) సనత్‌నగర్‌లోని ఆగ్రోమెక్ ఇండస్ట్రీస్ (స్టీల్ ఫ్యాక్టరీ)లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. రవీంద్రకుమార్‌కు భార్య స్వాతి(సీత), కుమారుడు రాఘవేంద్ర(9), కుమార్తె (8) ఉన్నారు. తనకున్న హెర్నియాకు శస్త్రచికిత్స చేయించుకోవాలని ఎల్‌బీనగర్‌లోని ఓ హాస్పిటల్‌లోని వైద్యులను సంప్రదించి ఈ నెల 3న హాస్పిటల్ చేరారు. పరీక్షించిన ఓ వైద్యులు 4న శస్త్ర చికిత్స చేస్తామని చెప్పి ఉదయం 7 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. 9.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ నుంచి వైద్యులు హడావుడిగా బయటికొచ్చి రవీంద్రకు మత్తు ఇంజక్షన్ ఇవ్వడంతో రియాక్షన్ వచ్చిందని చెబుతూ ఐసీయూలోకి తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని రోగి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారని, ఇలా ఏడు రోజుల పాటు వెంటిలేటర్‌పై చికిత్స అందించి రోగి కోలుకుంటున్నాడని తెలిపారన్నారు. ప్రాణాపాయం తప్పిందని, త్వరలోనే మామూలుగా అవుతారని తెలిపారని పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం ఐసీయూ నుంచి వార్డు రూంకు షిఫ్ట్ చేసి మరో రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారన్నారు. శుక్రవారం ఉదయం ఫిజియోథెరపీ వైద్యుడి సహాయంతో బెడ్‌పై నుంచి వీల్ చైర్‌లో కూర్చొబెడుతుండగా రవీంద్రకుమార్ కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు అరవడంతో వైద్యులు వచ్చి చికిత్స అందించినా అతన్ని బతికించలేకపోయారు. దీంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే రవీంద్రకుమార్ మృతి చెందాడని, అధిక మోతాదులో మత్తు మందు ఇవ్వడంతో మృతి చెందాడని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. చిన్న చికిత్స కోసం ఆస్పత్రికి వస్తే రూ. 4 లక్షలు ఇన్సూరెన్స్‌ను క్లయిమ్ చేసుకోవడంతో పాటు మరో లక్ష చెల్లించాలని ఆస్పత్రి వర్గాలు తెలిపాయని, కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో తాను పిల్లలు అనాథలం అయ్యామని నేను కూడా ఆత్మహత్య చేసుకుంటానని రవీంద్రకుమార్ భార్య స్వాతి రోదిస్తుండటంతో పలువురు ఆస్పత్రి వర్గాలపై మండిపడ్డారు. చివరకు పోలీసుల చొరవతో పరిస్థితి సద్దుమణిగింది.

ఘనంగా 'బచ్‌పన్' స్కూల్ వార్షికోత్సవం

వనస్థలిపురం: వనస్థలిపురం హిల్‌కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ, ఏపీ బచ్‌పన్ అకడమిక్స్ రీజనల్ డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌రెడ్డి, కె.రూపారెడ్డి వేడుకలను ప్రారంభించారు. రీజనల్ ఆపరేషన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు సునీత, గీతాంజలి, ప్రిన్సిపాల్ కల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.



'కల్వకుంట్ల' అవినీతి పాలనను అంతమొందిస్తాం

బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి

సైదాబాద్: రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం కొనసాగుతున్న అవినీతి పాలనను అంతమొందిస్తామని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. ప్రజల గోస–బీజేపీ భరోసా పేరుతో సైదాబాద్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ అన్నివర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న పథకాలను పార్టీ శక్తి కేంద్రాల నాయకులు ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తెలంగాణలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌ను అధికారం నుంచి దింపి ప్రజల ఆదరణతో ఈ సారి బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ పాల్గొన్నారు.